పత్రికాప్రకటన                                                    కాకినాడ, ఫిబ్రవరి 18, 2019

మీకోసం ప్రజావాణిలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు కార్తికేయమిశ్రా తెలిపారు.

సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద మీ కోసం ప్రజావాణి హాలులో 360 మంది అర్జీదారులు హాజరై జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలక్టరు-2సిహెచ్.సత్తిబాబుకు అర్జీలని అందజేసారు. ఈ సందర్భంగా కలక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలను నిర్ణత సమయంలో పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఫించన్లు, రేషన్ కార్డులు, ఉపాధి, ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు, భూ తగాదాలు, తదితర సమస్యల పై అర్జీలు, ఫిర్యాదులు రాగా సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు. పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామానికి చెందిన గుమ్మళ్లపుత్రయ్య తమగ్రామంలో సీలింగ్ భూములు, భూధాన భూములు ఉన్నాయని, వాటిని సాగుచేసుకొని శిస్తు చెల్లిస్తున్నామని, భారతీయ స్టేట్ బ్యాంకులో రుణాలు తీసుకొని సాగు చేసుకొన్నామని రుణాలు తిరిగి చెల్లించని స్థితిలో ఉన్నామని రుణాలు మాఫీ చేయాలని కలక్టరుకు అర్జీని అందజేయగా పెద్దాపురం ఆర్‌డిఓ ను విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలక్టరు ఆదేశించారు.

గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన గుర్రాల ప్రవీణ్ స్వరూఫ్, తన తండ్రితో కలిసి 1992 సం. నుండి ఎబినేజర్ చర్చిపేరిట క్రైస్తవ ప్రార్థన మందిరం నిర్వహిస్తున్నామని, అది శిథిలావస్థకు చేరినందున కొత్త భవన నిర్మాణంనకు గుడా అనుమతి కొరకు దరఖాస్తు చేశామని, మతపరమైన భవన నిర్మాణంనకు అనుమతి మంజూరు చేయాలని కలక్టరు అర్జీని అందజేయగా కాకినాడ ఆర్‌డిఓను విచారణ జరపాలని ఆదేశించారు. రాయవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన పులిదిండి గణేష్ వికలాంగుడనని ఎస్.సి కార్పొరేషన్ ద్వారా కిరణా మరియు ఫ్రాన్సీషాపు నిర్వహణకు రుణం మంజూరు చేయవల్సినదిగా కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా ఎస్.సి కార్పొరేషన్ ఇడి ని రుణం మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పెద్దాపురంనకు చెందిన గెడ్డం.అబ్బులు పేదవాడినని కొండపల్లి, ఆదూరుకు మద్య ఉన్న మెట్టభూములను పేదవారికి ఇచ్చారని, అందరికి పట్టాలు ఇచ్చారని తనకు మాత్రం పట్టా రాలేదని కలక్టరుకు ఫిర్యాదు చేయగా పెద్దాపురం ఆర్‌డిఓను విచారణ జరిపి అవకాశముఉన్న యెడల పట్టా మంజూరు చేయాలని కలక్టరు ఆదేశించారు. గుత్తిన దీవికి చెందిన కర్రి రామారావు సర్వే నెం.192లో 4ఎకరాల భూమికి ఎస్.సి వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని నది పరివాహక ప్రాంతమైన ందున ఇళ్లు మునిగిపోయాయని, గ్రామ అవసరాల కోసం ఉంచిన భూమి గోగుల్లంక గ్రామస్తులకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చారని తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా ఆర్.డిఓ అమలాపురంను విచారణ జరపాలని కలక్టరు ఆదేశించారు.

సామర్లకోట మండలం జి.మేడపాడుకు చెందిన నల్లమిల్లి అచ్చయ్యమ్మ భర్త అచ్చిరెడ్డి సర్వే నెం.836లో 1.41 ఎకరాల భూమి ఉందని పట్టా, పాసుబుక్ ఉన్నాయని మీ భూమి వెబ్ సైట్ వివరాలు లేవని జెసి కి తెలుపగా సామర్లకోట తహాసిల్థార్‌ను విచారణ జరిపి డిజిటల్ సైన్ చేసి భుమి వివరాలు పొందుపర్చాలని జెసి ఆదేశించారు.

సిహెచ్.వి.వి సత్యనారాయణ, ఎస్.ఎస్.ఎస్.విప్రసాద్, కె.సూర్యనారాయణ, టి.మల్లయ్య లైసెన్సడ్ సర్వేయర్లుగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం ఆర్ అండ్ ఆర్ యూనిటిలో పని చేసామని 5 నెలల జీతాలు ఇవ్వాలని జెసికి ఫిర్యాదు చేయగా రాజమహేంద్రవరం సబ్-కలక్టరును పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

అల్లవరం మండలం కొమరగిరిపట్నంకు చెందిన పోతుల నాగేశ్వరరావు నాలుగున్నార సెంట్ల ఇళ్లస్థలం ఉన్నదని దానిని తన అన్నకుమారుడు ఆక్రమించుకొని దారిమార్గం లేకుండ చేసాడని అడిగితే దౌర్జన్యం చేస్తున్నాడని న్యాయం చేయాలని జెసికి ఫిర్యాదు చేయగా ఆర్‌డిఓ అమలాపురంను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం డిఆర్‌ఓ ఎమ్.వి.గోవిందరాజులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)